మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## సిద్దిపేట మెడికల్ కళాశాలకు ఉన్నత విద్య పీజీ కోర్సులు

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ పలు విభాగాల్లో పీజీ కోర్సులు మంజూరు చేసి మంగళవారం సీట్ల కేటాయింపు చేసిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవతోనే సిద్దిపేట మెడికల్ కళాశాలకు కావాల్సిన అన్ని మౌళిక వసతుల కల్పన ఉన్న అధారంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఉన్నత విద్య సీట్లు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటీ వరకు ఎంబీబీసీ కోర్సు మాత్రమే ఉన్న సిద్దిపేట మెడికల్ కళాశాలకు ఇక ముందు నుంచి పీజీ ఉన్నత విద్యా కోర్సులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ మైక్రో బయాలజీ కోర్సులో 3 సీట్లు, కమ్యూనిటీ మెడిసిన్ కోర్సులో 4, ఫోరెన్సిక్ మెడిసన్ కోసం 4, సైకాలజీ కోర్సులో 3, ఫార్మకోలజీలో 5 సీట్లుతో ప్రారంభించడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ అమోదం లభించిందని మంత్రి వివరించారు.

## టీచర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**హుస్నాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త**
హుస్నాబాద్ పట్టణంలోని ఆదర్శ పాఠశాల (మోడల్‌స్కూల్)లో టిజిటి సైన్స్,టిజిటి హింది,పిజిటి తెలుగు సబెక్టులకు హావర్లీ బేసిక్ టీచర్ల నియామకం చేపడుతున్నట్లు పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మంగళవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆసకి _ గల అభ్యర్థులు సైన్స్,హిందీకి అయా సబ్జెక్టుల్లో డిగ్రి,బిఈడి లేదా తత్సమాన అర్హత కలిగి ఉండి టెట్ ఉత్తీర్ణత ఉండాలని,తెలుగు సబ్జెక్టు అభ్యర్థులకు ఆయా సబ్జెక్టుల్లో డిగ్రి,బిఈడి లేదా తత్సమాన అర్హత కలిగి ఉండాలని సూచించారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 4వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు తమ బయోడేటాతో పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలని ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 6వ తేదీన డెమో,ఇంటర్వ్యూ ఉంటుందన్నారు.పూర్తి వివరాల కోసం 8897521696 నంబర్‌కు సంప్రదించాలని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అన్నపూర్ తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

## ఎస్సీల జీవితాల్లో వెలుగులు నింపడానికే 'దళితభంధు'

### జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

**సిద్ది్దపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
అన్ని రంగాల్లో వెనకబడి ఉన్న ఎస్సీ వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాడానికే సిఎం కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని దళిత బంధు అమలు చేస్తున్నారని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవ సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో దళితబంధు పథకం కింద ఎంపికైన పాడి గేదెల(డెయిరీ) యూనిట్ల లబ్ధిదారులకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.బి.రామాచారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితబంధును లబ్ధ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత ముందుకు రావాలన్నారు. దళితబంధు పథకం దళితులు ఆర్థికంగా ఎదగాడానికి ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. దళితబంధు పథకం డబ్బులను దుర్వినియోగం చేయరాదాన్నారు. అనంతరం పాడిగేదెలను ఏవిధంగా పెంచుతున్నారని.. మంచి ఫ్యాట్, ఎక్కువ పాలు ఇస్తుయోనని అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎస్.బి.రామాచారి మాట్లాడుతూ దళితబంధు పథంలో డెయిరీ యూనిట్స్ పొందిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడ లేదన్నారు. డైయిరీ యూనిట్‌ను చక్కగా నడిపించుకుంటూ లబ్ధిదారులు అర్థికంగా ఎదిగి ఇతరులకు అదర్శంగా నిలువాలన్నారు. డివిఎహెచ్ఓ రవికుమార్ పాడిగేదెల పెంపకంపై విశ్లేషించి చెప్పారు. విజయ డెయిరీ మేనేజర్ గోపాల్‌సింగ్ తదితరులు మాట్లాడారు. అనంతరం డెయిరీ బుక్స్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. త్వరలోనే అందరికీ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే మీకోసం

### -ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. ఒక్కొక్కరి సమస్యను సావధానంగా విన్న ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, ఆర్‌కె. శ్రీనివాస్, జయరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, శివరామకృష్ణ, ప్రవీణ్‌గౌడ్, బొద్దుల కృష్ణ, శంకర్, గౌస్, నవీన్, అధికారులు పాల్గొన్నారు.

**నాగదేవతలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పూజలు...**

మంగళవారం నాగుల పంచమిని పురస్కరించుకుని మెదక్ పట్టణంలోని స్థానిక మల్లం చెరువు కట్టపై మహిళలతో కలిసి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నాగదేవతలకు పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలకు నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ నియోజకవర్గాన్ని రైలు కూతతోనే కాకుండా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు మేడి కళ్యాణి, జయశ్రీ, రాగి వనజ, మమత, చందన, ఆర్‌కె. శ్రీనివాస్, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, కృష్ణాగౌడ్, బొద్దుల కృష్ణ, ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ

### మాతశిశు ఆసుపత్రి, రూ. 7.50 కోట్లు మంజూరు

**హుస్నాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త**
తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాదిస్తోంది.ఇప్పటికే పలు ఆరోగ్య పథకాలతో అండగా నిలుస్తున్న ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా 50 పడకల సామధ్యంతో మాతశిశు సంరక్షణ కేంద్రంను మంజూరు చేసింది.ఇటీవల హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆసుపత్రిని సందర్శించి సమీక్ష నిర్వహించి ఇచ్చినమాట మేరకు మంగళవారం హుస్నాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మాతశిశు సంరక్షణ కేంద్రం నిర్మాణం కోసం రూ. 7.50 కోట్లు మంజూరు చేశారు. హుస్నాబాద్‌లో మాతశిశు కేంద్రం మంజూరు చేసిన సందర్భంగా హుస్నాబాద్ ఎమైల్యే వొడితల సతీష్‌కుమార్ ముఖ్యమంత్రి కేసీఆర్,వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**మాతశిశు ఆసుపత్రి మంజూరు కావడం హర్షనీయం...**

హుస్నాబాద్‌కు మాతశిశు ఆసుపత్రిమంజూరు కావడం హర్షనీయం అని టిఆర్ఎస్ యూత్ అక్కన్నపేట మండల కార్యదర్శి పాక సురేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో గతంలో మాతశిశు ఆసుపత్రి లేక ఈ ప్రాంత గర్భినులు,బాలింతలు దూర ప్రాంతాలకు,ప్రయివేటు ఆసుపత్రులకు వెల్లి ఆర్థికంగా నష్టపోయోవారని ఈ విషయం గమనించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హుస్నాబాద్‌కు 50 పడకల మాతశిశు ఆసుపత్రి మంజూరు చేయించడం సంతోషకరమైన విషయమన్నారు.

## ప్రతి ఒక్కరికీ తాగునీరు అందేలా చూడాలి

**కలుషిత నీరు వల్ల వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**



మాట్లాడుతున్న ప్రతిమ సింగ్

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని, కలుషిత నీరు వల్ల వ్యాధులు ప్రబలే అవకాశంఉన్నందున ఈ విషయంలో జాగ్రత్త వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ పాఠశాలలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, అక్కడ ప్రత్యేకంగా నల్లాలు బిగించాలని సూచించారు. దీంతో పాటు గ్రామ పంచాయితీల్లో మురుగు కాలువల వద్ద ఉన్న పైపుల్లోకి కలుషిత నీరు రాకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఏ మాత్ర నిర్లక్ష్యం వహించరాదని, ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ముంద జాగ్రత్తలు తీసుకోవడం, ఎక్కడైనా ట్యాంకులు, నల్లాలు, ఇతర పైప్‌లైన్లు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఆయా ప్రభుత్వ భవనాలను పూర్తి చేసి వినయోగంలోకి తీసుకేవచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడెక్కడ భవనాలు పూర్తి కావాల్సి ఉందని, ఏఏ స్థాయిలో ఉన్నాయన్న వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి వసతి గృహాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడంతో పాటు వైద్య సిబ్బంది హెల్త్ చెకప్ చేయాలని విద్యార్థులకు కావాల్సిన మందులను అందించాలన్నారు.ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఏమాత్రం నిర్లక్ష్యం, అశ్రద్ధ వహించినా ప్రజలు ఇబ్బందులు పడతారని, దీనిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. విధుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ సూచించారు.
ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్, మిషన్ భగీరథ అధికారి కమలాకర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నవీన్ కుమార్, జిల్లా అధికారులు విజయలక్ష్మీ, కేశురాం, జెమ్లా నాయక్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

**-విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ఇవ్వాలి**
**-ఆర్టిజన్‌లకు జెఎల్‌ఎంగా ప్రమోషన్లు ఇవ్వాలి**
**-తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్**




**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):**
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, విద్యుత్ ఉద్యోగులకు మెరుగైన పిఆర్‌సి ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ పట్టణ శివారులోని శోభ గార్డెన్‌లో సిద్దిపేట జిల్లా 3వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేయడం కోసం నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని పార్లమెంట్‌లో పెట్టిందని, దానిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ సవరణ చట్టంతో ఉద్యోగుల ఉపాధి, భద్రత, సమస్యలతో పాటు సాధారణ ప్రజలపై భారం పడుతుందన్నారు. దేశంలో బొగ్గు నిల్వలు అత్యధికంగా ఉన్నా ఆదాని కోసం కృత్రిమ కొరత సృష్టించి విదేశీ బొగ్గును కొనేలా విద్యుత్ ట్రాన్సిమిషన్లపై వత్తిడి చేసిందన్నారు.
విద్యుత్ ఉద్యోగులందరికీ మెరుగైన పిఆర్‌సి అమలు చేయాలని, నిత్యం పెరుగుతున్న గృహ అవసరాల ఖర్చులు, నాణ్యమైన సౌకర్యాలు పొందేలా విద్యుత్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, పిఆర్‌సి అందించాలన్నారు. సంవత్సరాల తరబడి ఆర్టిజన్లుగా ఉన్న కార్మికులను జేఎల్‌ఎంగా ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో ఉన్న 73 జిఓలను సవరణచేయాలని, కనీస వేతనాలు పెంచాలన్నారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆన్ మ్యాన్ వర్కర్స్, పీస్ రేట్ వర్కర్స్, డైలీవేజ్, మీటర్ రీడర్స్, మెయింటనెన్స్ వివిధరూపాల్లో పని చేస్తున్న కార్మికులందరికీ రెగ్యులరైజేషన్ చేసి ఈఎస్ఐ, పీఎఫ్, గుర్తింపుకార్డులు అందజేయాలన్నారు. అంతకుముందు ఆంధ్రా బ్యాంకు నుండి శోభ గార్డెన్ వరకు సిఐటియు నాయకులతో కలిసి బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం డివిజన్ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కుమారస్వామి, గోవర్ధన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, కంపెనీ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవీంద్రప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి బండ్ల స్వామి, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుచంద్రారెడ్డి, సుధాకర్, నర్సింహ్మాచారి, అశోక్, పర్శరాములు, ఆర్.నాగేందర్‌రెడ్డి, రవికుమార్, సిహెచ్.నర్సింలు, యాదగిరి, బండ్ల శ్రీను, చంద్రం తదితరులు పాల్గొనగా ఇతర యూనియన్ల నుండి యూఈఈయులో శ్రీకాంతాచారి, శ్రీనివాస్, మరాఠి కృష్ణమూర్తి, ఆర్టిజన్లు కృష్ణమూర్తి, శ్రీనివాస్, దాసు, రాజిరెడ్డి, బాల్‌లింగం తదితరులు చేరారు.

## సమయ పాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకోవాలి

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపె మల్లేష్

**హుస్నాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సమయ పాలన పాటించని వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిని స oదర్శించిన ఆయన వైద్యులు రాకపోవడంతో రోగులు పడిగాపులుకాస్తుండటం గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కొద్ది రోజుల క్రితం పిహెచ్‌సి నుండి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు అప్‌గ్రేడ్ అయి ప్రజలకు 24 గంటల మెరుగైన వైద్యంఅందుతుందనుకున్నామని కానీ తీరుమారక పోవడంతో గతంలో జిల్లా కలెక్టర్, మంత్రి హరీష్‌రావుకు ఫిర్యాదు చేయడంతో స్వయంగా మంత్రి హరీష్‌రావు వచ్చి వైద్యులను, సిబ్బందిని మందలించినా వారి తీరులో మార్పురాలేదని మండిపడ్డారు. ఈ విషయంపై కలెక్టర్ వెంటనే స్పందించి తనిఖీలు నిర్వహించి విధుట పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఆసుపత్రి వైద్యులు, సిబ్బందితో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్దఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో రోగులతో కలసి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## నేడు మంత్రి హరీశ్‌రావు రాక

**మర్కుక్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని శివారువెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ళను బుధవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నట్లు ఎంపిపి పాండుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఎంఆర్‌పిఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రమేష్

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామా నికి చెందిన మల్కగళ్ళ రమేష్‌మాదిగను నియమిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ సిద్ది పేట జిల్లా కో-కన్వీనర్ ముంద్రాతి కృష్ణమాదిగ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చినందుకు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ, జిల్లా కో-కన్వీ నర్ ముంద్రాతి కృష్ణమాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం తనవంతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని తెలిపారు.

## పకడ్బంధీగా ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష

### సీపీ శ్వేత




మాట్లాడుతున ్న సీపీ శ్వేత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో ఈనెల 7న నిర్వహించబోయే ఎస్ఐ పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేసుకోవాలని సీపీ ఎస్.శ్వేత పోలీసు అధికారులకు సూచించారు. సీపీకార్యాలయంలో మంగళవారం టి.రాష్ట్ర పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు నియమావళి మేరకు పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, పరిశీలకులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేయాలని అవగాహన కల్పించారు. జిల్లాలో 4544 మంది ఎస్ఐ అభ్యర్థులు ప్రిలిమినరీ రాత పరీక్ష రాయడానికి 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని పరీక్షకేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అదేశించారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల గుర్తింపు కోసం బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. ఉదయం 10తర్వాత అభ్యర్థులు ఒక్క నిమిషం అలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించారని తెలిపారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా హాల్ టికెట్‌లో పొందపరచి ఉంటాయని అభ్యర్థులు హాల్ టికెట్ నిబంధనలు మరిచిపొవద్దన్నారు. పరీక్ష హాల్‌లోకి ఎటువంటి ఎల్రక్టానిక్ ఇతర వస్తువులను అనుమతించారని తులిపారు. చేతులకు గోరింటాకు, మేహంది వంటివి పెట్టుకోవడం వలన బయోమెట్రిక్‌లో వేలిముద్రలు సరిగా వచ్చే అవకాశం ఉండదని తద్వారా అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గోరింటాకు, మెహంది వంటివి పెట్టుకోరాదన్నారు. సెల్‌ఫోన్లు, వాచ్‌లు ఎవరు తీసుకరావొద్దన్నారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు ఖచ్చితంగా అమలుచేయడం జరుగుతుందన్నారు. మెయిన్ గేట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు, చీఫ్ సూపరింటెండెంట్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. రాత పరీక్ష పూర్తిగా రీజినల్ కో-అర్డినేటర్ ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ రాజు,నోడల్ అఫీసర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అవగాహన సదస్సుల్లో పోలీసు అధికారులు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఫణిందర్, రమేష్, సతీష్, భాను ప్రకాష్, రవికుమార్, జానకీరామ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ధరణికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## గజ్వేల్‌లో 146 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మంజీరా కాన్సెప్ట్ స్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు 146 మీటర్ల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య దేశ ప్రజలు అందరూ గర్వపడేలా జాతీయ పతాకాన్ని రూపొందించిన తెలుగుబిడ్డ స్వతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పింగళి వెంకయ్య దేశానికి ఎనలేని సేవలు అందించాలని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మంజీరా కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ అంబదాస్, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, కూరాకుల శ్రీనివాస్, బొగ్గుల చందు, గంగిశెట్టి రవీందర్, ఎంఈఓ సునీత, బయ్యారం నర్సింలు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో ఐజి కమలహాసన్‌రెడ్డి

**రామాయంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:**
ట్రాఫిక్ రూల్స్‌ను సక్రమంగా పాటించకోవడం వల్ల ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల కారణంగా లక్షా 50 వేల మంది మృత్యువాత పడుతున్నారని పోలీస్ శాఖ ఐజి కమలహాసన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఆయన మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ ముందు అంబేద్కర్ సర్కిల్ వద్ద రోడ్డు సెఫ్టీ రూల్స్‌ను, ట్రాఫిక్ రూల్స్‌ను ప్రజలందరూ సక్రమంగా పాటించినట్లయితే కొంతవరకు రోడ్డు ప్రమాదాలు తగ్గే ఆస్కారం ఉంటాయని తెలిపారు. అలాగే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జంపు చేయరాదన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా మేలుగుతూ హెల్మెట్ ధరించాలని కోరారు. ముఖ్యంగా రోడ్డు క్రాస్ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటాయని తెలిపారు. ప్రమాదాలు జరగడానికి ముఖ్యంగా మూడు కారణాలు ఉన్నాయన్నారు. వాటిలో 1. మితిమీరిన వేగంతో కూడుకున్న డ్రైవింగ్, 2. వాహనాలు, 3. డ్రంక్ అండ్ డ్రైవ్. ఈ కారణాల చేత 75 శాతం మేరకు ప్రమాదాలు జరుగుతున్నాయనీ తెలిపారు. పోలీస్ శాఖ తరపున కూడా ఎన్నో రకాల కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అయితే ప్రతి చోట పోలీసులు ఉండరని, కేవలం పోలసులు అవగాహన కల్పించడం, నేరస్థులకు శిక్షణ పడే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్రజలు అన్ని సందర్భాల్లో నైపుణ్యత సాధించుకోవాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తతతో ఉండాలని పోలీస్ శాఖ ఐజి కమలహాసన్‌రెడ్డి సూచించారు. అంతకు ముందు సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యం ఉంటేనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్‌కు చెందిన పూజరోడ్డు ప్రమాదాలు జరగకుండా కొత్త అవేర్‌నేస్ నింపిందన్నారు. ఈ ట్రాఫిక్ అవేర్నెస్ వెయ్యి, రోజుల కార్యక్రమం అన్నారు. అనంతరం బస్సులో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శనకు ఐజితో పాటు జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి యాదగిరిరెడ్డి, రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాధే చంద్రం సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, తో పాటు పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోలీస్ శాఖ ఐజి కమలహాసన్‌రెడ్డి

## ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

**జగదేవ్‌పూర్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** జీవితంపై విరక్తిచెంది ఉరివేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుని సంఘటన జగదేవ్‌పూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం జగదేవ్‌పూర్ మండలకేంద్రానికి చెందిన కోనేటి రామకృష్ణ(28) కొంత కాలంగా మూర్చ వ్యాధితో ఇబ్బంది పడుతూ రెండు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు మృతిచెందారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన రామకృష్ణ సోమవారం రాత్రి తన తమ్ముడు రజినికాంత్ నిద్రించిన అనంతరం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం తెల్లవారుజామున రామకృష్ణ నిద్రించిన గదిలో చూడగా ఉరివేసుకొని మృతిచెందాడు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు రజినికాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు.

## 24 గంటల్లో చోరీని ఛేదించిన గౌరారం పోలీసులు

**వర్గల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో సోమవారం జరిగిన చోరీని గౌరారం పోలీసులు 24 గంటల్లో చేధించారు. ఈ దొంగతనంకు సంబంధించి గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వర్గల్ గ్రామంలోని చర్లపల్లి స్వామి, మద్దికుంట జగన్‌లు ఇద్దరు కలిసి గ్రామానికి చెందిన బోయిని సాదు ఇంట్లో సోమవారం రాత్రి దొంగతనంకు పాల్పడి సుమారు రూ.15వేల విలువైన 25 తులాల వెండి పట్టగొలుసులు ఎత్తుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు.


జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న రేషన్ డీలర్లు

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలంటూ జంతర్ మంతర్ వద్ద మాస్ ధర్నా

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త:** జాతీయ రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంగళవారం న్యూఢిల్లీలోని జంతర్ వద్ద రేషన్ డీలర్ల సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్ ధర్నాలో మెదక్ జిల్లా డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రేషన్ డీలర్లు చాలీచాలని కమీషన్‌తో చాలా ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వన్ నేషన్.. వన్ రేషన్.. వన్ కమీషన్ ఇవ్వాలని కోరారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో తక్కువ కమీషన్ ఇస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా ఒకే రేషన్ విధాన్ని అమలు చేయాలని, క్వింటాల్ బియ్యానికి 440 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. మెదక్ జిల్లా నుండి 200 మంది డీలర్లు మాస్ ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రభాకర్, శేఖులు, భిక్షపతి, కిష్టయ్య, నర్సింలు, నర్సోజీ, పాపయ్య చారి, అంతాగౌడ్, సుధాకర్ పాల్గొన్నారు.

## జలహనుమాన్ ఆలయంలో శ్రావణమాస పూజలు

**నర్సాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింత కుంట గ్రామ శివారులో వెలిసిన శ్రీజలహనుమాన్ ఆలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి నేతృత్వంలో, అన్నదాతలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ నకు చెందిన మంజుల జనార్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పూజారులు రాధాకృష్ణశర్మతోపాటు రాజు, శివ పంతులు వేద మంత్రాల మధ్య పూజలు చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, అన్నదాతలు ఇస్నాపూర్ నకు చెందిన మంజుల జనార్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలకు తల్లి పాలే శ్రేష్టమైనవి

### జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మజీ

**నర్సాపూర్, ఆగస్టు 2 .ప్రభాతవార్త:** పిల్లలకు తల్లి పాలే శ్రేష్టమైనవని జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మజీ సూచించారు. మంగళవారం నాడు ఆమె మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మజీ అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు అదేవిదంగా ఈ ఆవరణలో ఉసిరి, మునగ మొక్కలను నాటారు అనంతరం సెక్టార్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలను తప్పకుండా ఇవ్వాలన్నారు, తల్లి పాలకంటే బలవర్ధకమైనది ఏది లేదన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్కతల్లి పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలని సూచించారు. పిల్లల బరువులు, తల్లి పాల విలువలను వివరించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా మసంక్షేమ అధికారి బ్రహ్మజీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరళాకుమారి, అకౌంటెంట్ మహేశ్‌గౌడన అంగన్‌వాడి టీయరన పాల్గొన్నారు.

## పట్టణ సుందరీకరణకు స్థల పరిశీలన

**నర్సాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో పట్టణ సుందరీకరణ చేయుటకుగాను స్థలాన్ని పరిశీలన చేస్తున్నట్లు కమీషనర్ చాముండేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో సుందరీకరణ చేసేందుకుగాను స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. స్థలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపనున్నట్లు తెలిపారు. గుర్తించిన స్థలంలో మొక్కలు నాటడం, పరిశుభ్రం చేయడం జరిగిందని చెప్పారు. ఇదిలా వుండగా నర్సాపూర్ మున్సిఫల్ పరిధిలోని 4 వ వార్డు, 5 వవార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ ను స్ప్రే చేశామని తెలిపారు. అంతేగాక ఈ వార్డులో మొత్తం పరిసరాలను పరిశుభ్రం చేశామని మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ,మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

### గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్

**నర్సాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు గిరిజన సంక్షేమ సంఘం అధ్వర్యంలో పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించి సమస్యలనువిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గిరిజన గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ గది వద్ద విధ్యుత్ వైర్లు వ్రేలాడు తుండటంతో ప్రమాదం జరిగే అవకాశముందన్నారు. ఈ పాఠశాలలో విద్యార్థుల కనుగుణంగా మరుగుదొడ్ల లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ మేరకు పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ పాఠశాలలో గల దుస్థితిని, సమస్యలను మంత్రి హరీషనరావు దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు జైపాల్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నియోజక వర్గ అధ్యక్షులు శివాజీ నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు సామ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల హామీలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి

**చిన్నశంకరంపేట, 2,ప్రభాతవార్త:** వీఆర్ఏల హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వీఆర్ఏల మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ డిమాండ్ చేశారు. తమ హామిల అమలు చేయాలని మండల వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవదిక సమ్మె 9వ రోజుకు చేరింది. మంగళవారం వీఆర్ఏలు తహసీల్దార్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేసి నిరసన తెలియచేశారు. తమకు ఇచ్చిన హామిలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, బాబు, అనిల్, యాదగిరి, లక్ష్మణ్, వేణు, ఆనంద్, నారాయణ, సత్తయ్య, నర్సింలు, వేణు, దేవయ్య పాల్గొన్నారు.

## విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జెఎసి జిల్లా చైర్మన్ రాధాక్రిష్ణగౌడ్

**టేక్మాల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** విఆర్ఎల న్యాయ పరమైన డిమాండ్లను తక్షణమే తీర్చాలని జెఎసి జిల్లా చైర్మెన్ రాధాక్రిష్ణగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం టేక్మాల్‌లో సమస్యల పరిష్కరం కొరుతూ మండల విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేస్కేల్ ప్రమోషన్ వారసులకు ఉద్యోగాలే ఇచ్చే వరకు ఉద్యమాన్ని విరమించేంది లేదన్నారు. విఆర్ఎలు బాగు పడేవిధంగా జీతాలు పెంచుతాము అన్న హామీలన్ని అమలు చేయాలన్నారు. హామీలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్న వాటిని అమలు పర్చక పోవడంపై మండి పడ్డారు. విఆర్ఎల సమస్యలను పరిష్కరించక పోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వాని పట్టడం ఖయమన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చేయాలేని పక్షంలో భవిష్యత్తులో పోరాటాన్ని మరింద ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


సమ్మెలో మాట్లాడుతున్న జెఎసి చైర్మన్

# చిన్న ఘనపూర్‌ను కొల్చారంలో కలపాలి

**కొల్చారం, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

చిన్నఘనపూర్ గ్రామానికి కూత వేటు దూరంలో ఉన్న కొల్చారం మండలాన్ని కాదని రంగంపేటలో విలీనం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని చిన్న ఘనపూర్ గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం చిన్న ఘనపూర్ సొసైటీ ఆవరణలో గ్రామ సర్పంచి బొబ్బిలి ఇందిరా ప్రియదర్శిని సందీప్, ఉప సర్పంచి లక్ష్మీనారాయణగౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ సూరెగారి నరేందర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బాగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పుల్లబోయిన దుర్గేష్, మాజీ సర్పంచి వడ్ల భారతమ్మ లక్ష్మీపతి, సొసైటీ డైరెక్టర్ సోమ నర్సింలు, వార్డు సభ్యులు, గ్రామస్థులు సమావేశానికి హాజరై చర్చించారు. చిన్న ఘనపూర్ గ్రామానికి అతి దగ్గరలో ఉన్న కొల్చారం మండలాన్ని కాదని నూతనంగా ఏర్పాటయ్యే రంగంపేటలో విలీనంచేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న ఘనపూర్ గ్రామాన్ని కొల్చారం మండలంలోనే కొనసాగించాలని గ్రామ పంచాయితీ తీర్మాణం కాపీపై గ్రామ ప్రజలు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత పుల్లబోయిన మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో 90 శాతం ప్రజలు కొల్చారం మండలంలో కొనసాగించాలని తీర్మాణం చేశారని అన్నారు. కొంత మంది నేతలు తమ స్వంత ప్రయోజనాల కోసం చిన్నఘనపూర్ గ్రామాన్ని రంగంపేట మండల కేంద్రంలో విలీనం చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చెయ్యకుండా ఎలా తీర్మాణం చేస్తారని నేతలను గ్రామస్థులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కమ్మలి మల్లేశం, వెంకటకృష్ణ, ఇమ్రాన్ బాబా, గ్రామ ప్రజలు, ఆయా పార్టీ నేతలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామ ప్రజలతో సమావేశమైన నాయకులు


డ్రోన్ వాడకం గురించి రైతులకు వివరిస్తున్న వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ

## రైతులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వైపు మళ్లాలి

### వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ

రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 2, ప్రభాతవార్త : వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంవైపు మళ్లించడానికి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ తెలిపారు. మంగళవారం కోమటి పల్లి గ్రామంలో డ్రోన్‌ద్వారా పురుగుల మందు పిచికారిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి పురుగు, తెగులు మందులు వాడటంవల్ల ఖర్చు పెరగడంతోపాటు వాతావరణం, భూమి, నీటి కాలుష్యం జరగుతుందన్నారు. పంటకాలంలో సుమారుగా 4 నుండి 5 సార్లు వివిధ రకాల పురుగుమందులు, ఎరువులను పిచికారి చేసుకోవాల్సి ఉంటుందని సూచించారు. పిచికారి చేసే సమయంలో అతి శక్తివంతమైన మందుల ప్రభావం వల్ల రైతులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ముఖ్యంగా శ్వాససంబంధ, చర్మసంబంధ, క్యాన్సర్‌వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అందుకే ప్రత్యామ్నాయంగా డ్రోన్ల ద్వారా పిచికారి చేసే విధానంపై మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దూరం అంగన్‌వాడీ కేంద్రం


అంబాజీపేటలో పిచ్చిమొక్కలతో నిండి ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పాఠశాలలకు వెళ్లాలంటే చిన్న పిల్లలు మారం చేస్తారు. కానీ ఈ అంగన్ వాడీ కేంద్రానికి పిల్లలను పంపాలంటే తల్లితండ్రులు నిరాకరిస్తున్నారు. మండల పరిధి అంబాజీపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం పిచ్చి మొక్కలతో నిండి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పల్లె ప్రగతి-పట్టణ ప్రగతి వంటి కార్యక్రమాలు చేపట్టినప్పటికి ఈ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంను మాత్రం పట్టించుకునే అధికారులు కరువయ్యారు. పాఠశాల ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండి ఉండటంతో పాములు సంచరించే అవకాశం ఉందని, కనీసం పిల్లలు ఆడుకోవడానికి కూడ వీలు లేకుండా ఉందని, అంగన్ వాడీ కేంద్రానికి పిల్లల్ని ఏలా పంపాలని ప్రశ్నిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం మెదక్-చేగుంట ప్రధాన రహదారి పక్కనే ఉండటం విశేషం. నిత్యం అధికారులు రహదారి వెంటనే వెళ్తూ ఉంటారు. అంగన్ వాడీ కేంద్రానికి ఉన్న ప్రధాన గేటును ఎప్పటికి తెరచి ఉంచుతారు. ఈ విషయమై అంగన్ వాడీ సూపర్ వైజర్ శైనిని 'వార్త' వివరణ అడుగగా తనదృష్టికి ఈవిషయం రాలేదని, పరిశిలించి తదుపరి చర్యలుతీసుకుంటామని ఆమె తెలిపారు.

## దానంపల్లి ఉప సర్పంచి లచ్చమ్మ మృతి పట్ల సంతాపం

**పెద్దశంకరంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దానంపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచి కట్ట లచ్చమ్మ ఇటీవల మృతి చెందడంతో చెందడంతో మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించి ఆమె మృతికి సర్పంచితో పాటు గ్రామ పెద్దలు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె గ్రామానికి చేసిన సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో దానంపల్లి సర్పంచి గడ్డి రాణి, పంచాయితీ కార్యదర్శి స్వరూప, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు నారాగౌడ్, సాయిలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సమావేశం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మంగళవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు నీరుడు సాయిలు, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్‌లు హాజరై వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ఇంతవరకు కార్మికులకు గాని, ప్రజలకు గాని ఏ విధం గానూ ఉపయోగపడలేదని వారు విమర్శించారు. అందుకు నిరసనగా ఆగష్టు 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు జిల్లాలో అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులు అందరూ నల్ల రెబ్బెన్ బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న వారు రంగారావు, గడ్డం శీను, వెంకటరాజం, శివశంకర్, రఘునాథ్, రాజయ్య, లక్ష్మణ్‌నాయక్, సికిందర్ నాయక్, బి లక్ష్మి, పి యాదమ్మ, ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పట్లోరి రాజు

## టిఆర్ఎస్ పాలనలోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ

### టీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పాలనలోనే గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు జంగరాయి-చిన్న శంకరంపేట వరకు పాదయాత్ర చేయడం హస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రోడ్డుకు రూ. 90 లక్షలు మంజూరయ్యాయని, వర్షాకాలం కారణంగా పనులు ముందుకు సాగడం లేదన్నారు. బిటి రోడ్డు వేస్తే వర్షాల వల్ల పాడయ్యే అవకాశం ఉందని చెప్పారు. అందువల్లే రోడ్డు పనులు ఆలస్యం అవుతున్నాయని వివరించారు. వర్షాలు తగ్గు ముఖం పట్టాక రహదారి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు వివరించారు. ఎస్డిఎఫ్ నిదుల ద్వారా మిర్జాపల్లి తండా రోడ్డుకు 31లక్షల 40వేలు, పిడబ్యూడి రోడ్డు రుద్రారం నుండి చందంపేట 29 లక్షలు, గవ్వలపల్లి నుండి గవ్వలపల్లి తండా 42లక్షల12వేలు, గవ్వలపల్లి నుండి ఎస్.కొండాపూర్ 83లక్షల92వేలు మొత్తం చిన్నశంకరంపేట మండలానికి 1కోటి 86లక్షల 44వేల రుపాయలను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూడలేకే విపక్షాలు విమర్శిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ టీఆర్ఎస్ మీద బురద చల్లే పనులు మానుకోవాలని సూచించారు. సర్పంచి బందెల జ్యోతి, నాయకులు శ్రీనివాస్, ప్రభాకర్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్రలు చేసి వారు తమన ఉనికిని చాటుకుంటున్నారన్నారు. చిన్నశంకరంపేట-జంగరాయి రోడ్డు మిద ప్రయాణించాలంటే ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమే అని, ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తిసుకెళ్లామని, స్పందించిన ఎమ్మెల్యే నిధులను మంజూరు చేసిందని, వర్షాల కారణంగా రహదారి నిర్మాణం ఆలస్యం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బక్కనగారి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, బందెల జ్యోతి, పడాల శ్రీనివాస్, బందెల ప్రభాకర్, పొలంపల్లి సత్తయ్య, టీఆర్ఎస్వీ నరేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాజ్‌కుమార్ ఉన్నారు.

## అల్లాదుర్గంలో నాగల పంచమి

**అల్లాదుర్గం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలంలోని గడిపెద్దపూర్, ముస్లాపూర్, చిల్వర్, చేవెళ్ల, కాయిదంపల్లి తదితర గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వేకువజామునుండే లేచి కొత్తబట్టలు దరించి ఆయా గ్రామాలలోని గ్రామాల శివారులోని ఆలయాలవద్ద గల పుట్టల వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో నాగదేవతకు ప్రత్యేక పూజలు చేసి, పుట్టలో పాలుపోశారు. ఈ సారి పంటలు బాగా పండాలని, ప్రతి ఇళ్లు సిరిసంపదలతో తూగాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దివించాలని నాగదేవత అమ్మవారికి మొక్కలను తీర్చుకున్నారు.

### కొల్చారం మండలంలో...

**కొల్చారం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు పుట్టకు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపడుతుందని నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు మండల కేంద్రమైన కొల్చారం తోపాటు ఆయా గ్రామాల్లో మహిళలు పుట్టలో పాలు పోసి నాగుల పంచమిని ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే భక్తులు కొల్చారం శివాలయం, రేణుక ఎల్లమ్మ ఆలయం, పోచమ్మ, కాళికాదేవి ఆలయాల్లో గ్రామ మహిళలు చిన్న పెద్ద తేడాలేకుండా ఆలయాల వద్దకు వెళ్లి పుట్టలో పాలుపోసి కుంకుమ, పసుపు పుట్టపై చల్లి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ వెంట తీసుకువచ్చిన ప్యాలాలను పుట్టపై చల్లి, ప్రత్యేక పూజలు చేశారు. తమ మొక్కలను చెల్లించుకొని అనంతరం భక్తులు తీర్థప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు మాట్లాడుతూ పాములు ప్రజలకు హామీ చేయకూడదని, పాముల పుట్టలో పాలు పోసి నాగదేవత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## తీసుకున్న రుణాలు వెంటనే చెల్లించాలి

### పిఏసిఎస్ అల్లాదుర్గం అధ్యక్షులు దుర్గారెడ్డి

**అల్లాదుర్గం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అల్లాదుర్గంలో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని పిఏసిఎస్ అల్లాదుర్గం అధ్యక్షులు దుర్గారెడ్డి తెలిపారు. సహకార సంఘంలో రైతులు (ఎస్ఏట) స్వల్పకాలిక రుణాలను రైతులు రెన్యూవల్ చేసుయించు కోవాలని ఆయన కోరారు. గతంలో రైతులు తీసుకున్న రుణాలను చెల్లించేందుకు అధికారలకు సహకరించాలని ఆయన కోరారు. రెన్యూవల్ చేసుకునే రైతులు రైతు ఆధార్‌కార్డు, పట్టాపాస్‌బుక్ జిరాక్స్ కాపీలు సహకారసంఘంలో అందజేయాలని ఆయన తెలిపారు. ప్రతి రైతు ఈ సంఘం నుండి తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి రుణాలు పొందాలని ఆయన కోరారు.

# ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు

**నర్సాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

73వ షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాల జివోలను సవరించాలని, విడుదల చేసిన 5 జివోలను గజిట్ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం నర్సాపూర్‌లోని సిఐటియు కార్యాలయంలో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పోరాట ఫలితంగా 2021 జూన్ నెలలో 68 షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాల జివోలను సవరించాలని బీడి, హమాలీ ,బవన నిర్మాణ కార్మికుల, ట్రాన్స్‌పోర్టు రంగాల కార్మికులతో పాటు ఇతర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, ఉపాధీకల్పన గురించి గొప్పలు చెప్పుకుంటుంది తప్ప వాస్తవానికి అభివృద్ధికి, ఉపాధీ, ఉద్యోగ కల్పనకు ఆమడ దూరంలో ఉందన్నారు. ఈ మేరకు కార్మికులకు కనీస వేతనాలు జివో లను సవరించాలన్న ప్రదాన డిమాండ్‌తో సిఐటియు అధ్వర్యంలో బుదవారం హైద్రాబాద్‌లో నిర్వహించనున్న చలో హైద్రాబాద్ కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు మొత్తం అధిక సంఖ్యలో హాజరయ్యి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు కోరారు. ఈకార్యక్రమంలో జనార్థన్, సురేశ్, సాయిలు, దశరథ, మంజులత, నశీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగరాజు


పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

## ఘనంగా నాగుల పంచమి

**నిజాంపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:** నమస్తే దేవ దేవేశా.. నమస్తే ధరణిధర.. నమస్తే నాగేంద్ర ఆది శేష నమస్తుతే.. అంటూ రైతన్నలకు పరోక్షంగా సహకారం అందిస్తున్న నాగ దేవత నాగేంద్రునికి నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద నాగుల పుట్టకు పూజలు చేసి పాలు పోశారు. ఈ సందర్భంగా సర్పంచి గేరుగంటి అనూష మాట్లాడుతూ గ్రామాన్ని, తమ కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని వేడుకుంటూ పుట్టకు పసుపు రంగురంగుల పూలు ఒత్తులతో అలంకరించి పుట్టలో పాలు పోసి నమస్కరించడం జరిగిందన్నారు.

### పాపన్నపేట మండలంలో...


నాగుల పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

**పాపన్నపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు నాగుల పంచమి పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునే పిల్లా పాపలతో నూతన వస్త్రాలు ధరించి ఆలయాలతో పాటు గ్రామ శివారులోని నాగుల పుట్ట వద్దకు చేరుకుని పుట్టలోపాలుఏ పోసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చిన్నారుల ఆటపాటలతో గ్రామాలు సందడిగా మారాయి.

### నర్సాపూర్ మండలంలో...

**నర్సాపూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నాగుల పంచమీ పండగను మంగళవారం నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉదయాన్నే లేచి స్నాన సంధ్యాధి క్రతువులను పూర్తి చేసుకొని నూతన వస్త్రాలను ధరించి భక్తి శ్రద్దలతో ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. కాగా నర్సాపూర్‌లో మహిళలు శివాలయంలో, రేణుకా ఎల్లమ్మ, పోచమ్మ దేవత ఆలయంలో ఎల్లమ్మదేవి ఆలయం ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయాల వద్దగల పుట్టలో నాగదేవతలకు పాలుపోశారు. నర్సాపూర్ పట్టణంతో పాటు మండలపరిధిలోని గ్రామాల్లో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

### కౌడిపల్లిలో...


కౌడిపల్లిలో నాగులపుట్టవద్ద పాలుపోసి పూజలు చేసున్న మహిళలు

**కౌడిపల్లి, ఆగస్టు 2 .ప్రభాతవార్త:** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి మండల వ్యాప్తంగా మంగళవారం మహిళలు నూతన వస్త్రాలు ధరించి గ్రామ దేవతల ఆలయాల ఎదుటగల నాగుల పుట్టలో పాలు పోసి నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేసి నాగుల పంచమీ పండగను ఘనంగా జరుపుకున్నారు. కౌడిపల్లిలో ఉదయం నుండి మహిళలు నూతన వస్త్రాలను ధరించి గ్రామ దేవతలైన శ్రీ పోచమ్మ రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత నాగులమ్మకు నాగులపుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమీ పండగ సందర్భంగా నాగదేవతకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేసినట్లైతే గ్రామ దేవతల అనుగ్రహంతో ఈ సంవత్సరం పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండేలా గ్రామ దేవతలు అనుగ్రహిస్తారనేది భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వ్యాపారస్తుల కుటుంభీకుల, మహిళలు, పెద్దలు, చిన్నలు భక్తులు పెద్ద సంఖ్యలో నాగుల పుట్టలో పాలుపోసి మొక్కులు తీర్చుకున్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

**చిన్నశంకరంపేట, 2, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కొర్విపల్లి గ్రామ సర్పంచి పద్మ మల్లేష్ అన్నారు. మంగళవారం మండల పరిధి కోర్విపల్లి గ్రామంలో గ్రామస్తులకు చెట్లను ఆమె పంపిణి చేశారు. ఆమె మాట్లాడుతూ చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని, తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఆమె సూచించారు.

## విఆర్ఎలకు పేస్కేల్ అమలుచేయాలి


మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం

**హవేళిఘనపూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ 2018 ఎన్నికల మెనిఫెస్టోలో వీఆర్ఏలకు పేస్కేల్ వర్తింపజేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి కె.మల్లేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు రోడ్డును శుభ్రం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన దీక్షకు కూర్చున్నారు. మండల కేంనరదంలో వీఆర్ఏల దీక్షల కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో పనిచేసే వీఆర్ఏలకు పేస్కేల్ వర్తింపజేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట తప్పడం వల్ల వీఆర్ఏలు సమ్మెకు దిగారని ఆయన తెలిపారు. వారసత్వ ఉద్యోగాలు, సకాలంలో జీతాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తలారి సంజీవులు, నాయకులు రామచందర్, లక్ష్మయ్య, సంతోష్, గోపాల్, అరవింద్, ప్రభు చరణ్, వీఆర్ఏల తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరుకున్న వీఆర్ఏల రిలే నిరాహార దీక్షలు

### -గులాబీ పువ్వులతో తహశీల్దార్‌కు వినతి

**కొల్చారం, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

వీఆర్ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు అబ్బాస్ ఆధ్వర్యంలో వీఆర్ఏలు అందరూ కలిసి కొల్చారం తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు గులాబీ పువ్వులను ఇచ్చి తమకు మద్దతు తెలిపాలని, తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అశ్విని, వీఆర్ఏలు రామయ్య, శివయ్య, భూమవ్వ, మల్లయ్య, దేవయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్ పుస్తకాలను అవిష్కరిస్తున్న సర ్పంచ్ మాధురి

## ఘనంగా చరక మహర్షి జయంతి

**కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఆయుర్వేద పితమహుడైన చరక మహర్షి జయంతిని కొండపాక పిహెచ్‌సిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ చిట్టి మాధురి చేతుల మిదుగా ఆయుష్ పుస్తకాలను అవిష్కరించి మాట్లాడారు. ఆయుర్వేదం ఎన్నో రకాల వ్యాధులను నయం చేయడంలో ముందుందన్నారు. ప్రభుత్వం ఆయుర్వేద వైద్యంను సైతం ప్రజలకు అందుబాటులో ఉంచిందన్నారు. ప్రాచిన ఆయుర్వేద వైద్యానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. ప్రజలందరు ఆయుర్వేద వైద్యంను అనుసరించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరె భాస్కర్, నాయకులు మంచాల కనకరాములు, అరుట్ల కనకయ్య, వైద్య సిబ్బంది శివ, మహెష్, సంధ్య, అశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**బెజ్జంకి, అగస్టు 2, ప్రభాతవార్త :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట మండల ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జనగం శంకర్, లింగాల బాబు, బోనగిరి గంగారాం, చింతకింది పర్శరాములు, వడ్లూరి పర్శరాములు, మాంకాలి బాలయ్య, బర్ల శంకరయ్య, మాంకాలి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైనవారికి పింఛన్లు అందజేయాలి



ఎంపిడిఓకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, అగస్టు 2, ప్రభాతవార్త :** వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులు, ఒంటిరి మహిళలకు పెన్షన్ అందజేస్తామని దరఖాస్తులు తీసుకోవమే తప్ప పెన్షన్ అమలు చేసిన దాఖాలాలు కనిపించడం లేదని బిఎస్పీ నియోజవర్గ అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిఎస్‌పి మండల కన్వీనర్ లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి పెన్షన్ అందజేయాలని కోరుతూ స్థానిక గ్రామ పంచాయతీ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపిడిఓ దమ్మని రాముకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇవ్వ కుంటే అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో రేగులపల్లి సెక్టార్ అధ్య క్షులు మాతంగి తిరుపతి, ప్రధాన కార్యదర్శి నిషాని సురేష్, బోనగిరి నర్సయ్య, బోషా బాలయ్య, వృద్దులు పండిపల్లి రవి, మిట్టపల్లి రామచంద్రం, వేమన, వృద్దులు, దివ్యంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు పాల్గొన్నారు.

## ఘనంగా శీత్లా భవాని వేడుకలు



శీత్లా భవాని వేడుకల దృశ్యం

**హుస్నాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం పెద్ద తండాతో పాటు చౌడుతండాలలో మంగళవారం శీత్లా భవాని వేడుకలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గిరిజన మహిళలు తమ ఇండ్ల నుండి నైవేద్యాన్ని డప్పు చప్పుల్లతో తమ ఆరాధ్య దేవతల వద్దకు ఊరేగింపుగా తరలివెళ్లి వేడుక వద్దకు తరలి వెళ్లి దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా పిల్లా పాపలు, పాడి పంటలు సంమృద్ధిగా ఉండాలని దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమాలలో పెద్ద తండా సర్పంచ్ గుగులోతు లక్ష్మిసక్రు, ఎంపిటిసి వేముల శ్రీనివాస్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోతు భాస్కర్‌నాయక్, గుగులోతు శివరాజ్, రాజునాయక్, వాగ్య నాయక్, హరినాయక్, ధరావత్ తిరుపతినాయక్, భూక్య సుధాకర్, మల్లేష్, జవహర్‌లాల్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరసన

**హుస్నాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ములుగులో న్యాయవాది మల్లారెడ్డి దారుణ హత్యను ఖండిస్తూ మంగళవారం రోజున హుస్నాబాద్ కోర్టు ఎదుట హుస్నాబాద్ న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఒగ్గోజు సదానందం, ఉపాధ్యక్షుడు కన్నోజు రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి దేవేందర్, ఏసుదాసు, చిత్తారి రవిందర్, మురళిమోహన్, పిట్టల దేవదాస్, దీకొండ ప్రవీణ్ పాల్గొన్నారు.

## చిన్న వానకే భారత్‌నగర్‌లో రోడ్డుపై పారిన వర్షం నీరు

**సిద్దిపేట అర్బన్, అగస్టు 2, ప్రభాతవార్త :** పట్టణంలోని లోతట్టు ప్రాంతమైన భారత్‌నగర్‌లో చిన్నవానకే మంగళవారం వరద నీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిన్న వానకే వరద నీరు పారడంతో కొద్ది సేపు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలకు మురికి కాల్వలు నిండి వర్షపు నీరు రోడ్డుపై పారుతూ ఇండ్లలోకి వచ్చి చేరుతున్న పట్టించుకునే నాథుడు లేడు. మురికి కాల్వల్లో పెరుకు పోతున్న చెత్త, చెదారాన్ని, మట్టిని వెంట వెంటనే తొలిగించకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా ఇదేపరిస్థితి దాపురిస్తుందని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు రోడ్డుపై పారకుండా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి భారత్‌నగర్‌లోని శివాలయం నుంచి పాత బస్టాండు వెళ్లే దారిపై వర్షం నీరు రోడ్డుపై ప్రవహించకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



భారత్‌నగర్‌లోని శివాలయంవద్ద రోడ్డుపై పారుతున్న వర్షం నీరు

# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**కొమురవెల్లి, అగస్టు 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయా గ్రామాల్లో మంగళవారం నాగుల చవితిని మహిళలు ఘనంగా నిర్వహించారు. నాగదేవత అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టల్లో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి మహిళలు దేవాలయాలకు తరలివచ్చి దేవాలాయల అవరణలో గల పుట్టలో పాలుపోశారు. నాగుల చవిత కార్యక్రమంలో పెద్ద యెత్తున మహిళలు పాల్గొన్నారు.



పుట్టలో పాలు పోస్తున్న మహిళలు

### వర్గల్ మండలంలో...

**వర్గల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా నాగులపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆడపడుచులు ఉదయాన్నే లేచి నూతన వస్త్రాలు ధరించి నాగదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. పుట్టలలో పాలు పోయడంవల్ల సంతానం లేనివారికి సంతానం కలిగిందని విశ్వాసంగా భావించి ఆనాదిగా వస్తున్న ఆచారాన్ని భావితరాలకు అందేవిధంగా హైందవ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

### హుస్నాబాద్ పట్టణంలో...

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణంలోని మరకత లింగేశ్వర శివాలయంతో పాటు నాగులమ్మ దేవాలయం వద్ద మంగళవారం రోజుననాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొని నాగమయ్య, నాగులమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై నాగులమ్మకు పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిత్తారి పద్మతో పాటు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### గజ్వేల్ మండలంలో...

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నాగుల పంచమివేడుకలను మంగళవారం మహిళలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు పెద్ద ఎత్తున పలు దేవాలయాలకు వెళ్ళి పూజలు నిర్వహించారు. ఆలయాల ప్రాంగణంలో ఉన్న పుట్టల్లో పాలు పోసి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. కౌన్సిలర్లు బబ్బూరి రజిత గౌడ్, తలకొక్కుల భాగ్యలక్ష్మి, మర్కంటి వరలక్ష్మి, పంబాల అర్చన, శీర్ల శ్యామల, లక్ష్మి, గంగిశెట్టి చందన, గుంటుకు శిరీషలు వారివారి వార్డుల్లో మహిళలతో కలిసి పుట్టలలో పాలుపోసి పూజలు నిర్వహించారు. నాగులపంచమి సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

### రాయపోల్ మండలంలో...

**రాయపోల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి నాగదేవత విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ కుటుంబాలను నాగదేవత చల్లగా చూడాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు.



హుస్నాబాద్‌లో నాగులమ్మకు పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



గజ్వేల్‌లో పుట్ట వద్ద పూజలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్

## ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించిన అదామ కంపెనీ ప్రతినిధులు

**గజ్వేల్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** ఫర్టిలైజర్స్ డీలర్లు ఎదుర్కుంటున్న సమస్యలు ఏమైనా ఉంటే కంపెనీకి తెలియజేయాలని అదామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ సప్లై చైన్ డాన్ ఓమీర్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మార్కెట్‌లో పలు ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. అదామ ఇండియా కంపెనీకి సంబంధించిన పలు అంశాలపై స్థానిక డీలర్లు బాల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చెన్నారెడ్డి, జార్జిరెడ్డి, రాయపురెడ్డితో సమావేశం అయ్యారు. కంపెనీకి సంబంధించిన అంశాలు ప్యాకేజీ, క్వాలిటీ, డెలివరీ, రైతుల సమస్యలు, మార్కెట్‌లో ఉన్న సమస్యలు, భవిష్యత్తులో విత్తనాలు, రసాయనాలు, ఎరువులు సప్లై చేస్తే ఎలా ఉంటుంది అనే తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అదామ ఇండియా నేషనల్ సేల్సన హెడ్ సూర్యదేవర బాలాజీవరప్రసాద్, ఇండియా సప్లై చైన్ హెడ్ సలాబ్‌జైన్, సౌత్ ఇండియా సేల్స్ హెడ్ పాపునాయుడు, రాయల తెలంగాణ జోన్ జనరల్ మేనేజర్ లింగారెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, ఏజీఎం డీ.శివప్రకాష్, రీజినల్ మేనేజర్ కెఎం.రాములు, ఎఆర్ఎం రామాంజులురెడ్డి, మార్కెటింగ్ డెవలప్‌మెంట్ మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, కమర్షియల్ సేల్స్ ఆఫీసర్ చిట్టాపురం కనకరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు శివ, నవీన్, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీ ఇచ్చి వినూత్న రీతిలో విఆర్ఏల నిరసన

**తొగుట, ఆగస్టు 2, ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులకు, ప్రజలకు టీ ఇచ్చి వినూత్నరీతిలో నిరసన చేపట్టారు. విఆర్ఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో విఆర్ఏల మండల అధ్యక్షులు టంకరి నర్సింలు, ప్రధాన కార్యదర్శి బత్తుల మల్లేశం, కనకయ్య, కాళ్ల స్వామి, విఆర్ఎలు పాల్గొన్నారు.

## పత్తి పంటల పరిశీలన

**రాయపోల్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద అరెపల్లిలో అధిక సాంద్రత పద్ధతితో సాగు చేస్తున్న పత్తి పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు బాబునాయక్ మంగళవారం గ్రామ సర్పంచ్ కరుణాకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధిక సాంద్రత పత్తిలో ఎకరానికి 25 నుండి 28 వేల మొక్కలు సాగుచేసి, సరైన సమయానికి మేపేక్వాట్ క్లోరైడ్ పిచికారి చేయాలన్నారు. 45,65 రోజులకు స్ప్రే చేయడం వలన పంట దిగుబడి ఒకేసారి వస్తుందని, అలాగే రైతులు యాసంగిలో రెండవ పంట వేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని స్వర్ణలత, నుజివీడు సీడ్స్ అర్ఎం విజేంద్ర, ప్రవీణ్, సెక్రటరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదం జరిగిన మొదటి గంటే కీలకం

### అర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సురేంద్రగౌడ్

**సిద్దిపేట రూరల్, అగస్టు 2, ప్రభాతవార్త:** ప్రతి ప్రమాదంలో మొదటి గంట చాల కీలకమని..గంటలోపు అసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను కాపాడడం సులభమని సిద్దిపేట అర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సురేంద్రగౌడ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం అసోసియేషన్ నాయకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అంజనేయులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈనెల 4న ప్రపంచ అర్థోపెడిక్ డే సందర్భంగా ఈచ్ వన్ సేవ్ వన్ కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు ప్రమాదం, హార్ట్ ఎటాక్, విద్యుత్ షాక్ గురైన వారిని వెంటనే అసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. ఈనెల 4న సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడిటోరియంలో నిర్వహించే ఈచ్ వన్ సేవన్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రైతులకు కొండంత అండ రైతు బీమా : సర్పంచ్

**దుబ్బాక, అగస్టు 2, ప్రభాతవార్త :** పేదింటి రైతు కుటుంబాలకు కొండంత భరోసా రైతు బీమా పథకమని సర్పంచ్ తౌడ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని చీకోడ్‌లో గత కొద్ది రోజుల క్రితం మరణించిన ముత్తయ్య మృతి చెందడంతో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అదేశాల మేరకు గురువారం బాధిత కుటుంబానికి రైతు బీమా రూ. 5 లక్షల చెక్కును అయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. బాధిత రైతు కుటుంబాలకు రైతు బీమా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు అండగా నిలుస్తున్న టిఆర్ఎస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొంగరి ముత్తరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నారాయణఖేడ్, అగస్టు 2 ప్రభాతవార్త:** విఆర్ఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయు జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు. నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ముందు విఆర్ఎలు రిలే నిరహర దీక్షలు 9వ రోజుకు చేరుకున్నాయి. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు ఏ ఒక్కడి కూడా నేరవేర్చలేదన్నారు. విఆర్ఎలు చేస్తున్న సమ్మెకు మద్దతుగా నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, సంఘం జిల్లా కార్యదర్శి అంజాగౌడ్, నర్సింహగౌడ్, విఆర్ఎల జేఏసీ నాయకులు ఖాజామియా, విఆర్ఎలు సాయిలు, లక్ష్మయ్య, బాల్‌రాజ్, బేతయ్య, గుండప్ప, వైద్యనాథ్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ నాయకుడు వాహబ్

## పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### యువజన కాంగ్రెస్ నాయకులు వాహబ్

**సిద్దిపేట అర్బన్, అగస్టు 2, ప్రభాతవార్త:** పాఠశాలలు పున:ప్రారంభించి నెలలు గడిచిపోతున్న నేటికి విద్యార్థులకు యూనిఫామ్స్ అందించకపోవడం సరికాదని యువజన కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షులు వహబ్ అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి అదేశాల మేరకు మంగళవారం యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు సమస్యలు, మధ్యాహ్న భోజనం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాటా్లడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందడం లేదన్నారు. విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు నేటికి అందలేదన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలన్నారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుంటే అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్, పట్టణ మైనార్టీ చైర్మన్ ముస్తక్‌మున్నా, యువజన కాంగ్రెస్ నాయకులు జావిద్, జూనిద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన తిమ్మారెడ్డిపల్లి మల్లయ్య ఆనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు, గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ నిరుపేద మృతుని కుటుంబానికి స్థానికి నాయకుల ద్వారా రూ।। 5 వేల ఆర్థిక సహాయం అందించారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**జగదేవ్‌పూర్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్థానిక ఎస్ఐ కృష్ణమూర్తి పోలీస్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మహిళల భద్రత, షీటీమ్స్ ఉపయోగాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయస్సులో వివాహాలు చేసుకోవడం వల్ల అనర్థాలు జరుగుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలి

**హుస్నాబాద్/అక్కన్నపేట, ఆగస్టు2, ప్రభాతవార్త** విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి ఎడల వనేష్ డిమాండ్ చేశారు. మంగళవారం అక్కన్నపేటలో విఆర్ఎలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఐ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు విఆర్ఎలకు పేస్కేలుతో పాటు వెంటనే అర్హులకు విఆర్ఎగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విఆర్ఎలతో కలసి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కొమ్ముల భాస్కర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్, నాయకులు మంద శ్రీను, కొమురయ్య, మాచర్ల శ్రీను పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు:

### ఎస్ఐ సజ్జనపు శ్రీధర్

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తప్పవని హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ హెచ్చరించారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణ శివారులో ఎస్ఐ శ్రీధర్ తమ సిబ్బందితో కలసి విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడ్డ 93 వాహనాల పెండింగ్ చాలన్లు రూ15,475 కట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న చాలన్లను వాహన దారులు వెంటనే కట్టాలని నంబర్ ప్లేట్ సరిగా లేని, ఇతర రాష్ట్రల వాహనాలు కొనుగోలు చేసి అక్కడ రిజిస్టేషన్ అయి ఉన్నవారు తమ నంబర్ ప్లేట్‌లను వెంటనే తెలంగాణ రాష్ట్రంలోకి చట్టబద్దంగా మార్చుకోవాలని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ఎక్కించుకోవద్దని, డ్రైవింగ్ చేసే సమయంలో కచ్చితంగా యూనిఫాం వేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. వాహనాలకు ముందు వెనక రెండు వైపులా నంబర్ ప్లేట్లు కనిపించేలా అమర్చుకోవాలని, ముందుగాని వెనుక గాని నంబర్ లేకుంటే వాహణదారులు వెంటనే అమర్చుకోవాలని లేని పక్షంలో వాహనాలు సీజ్ చేస్తామన్నారు. ప్రతీ వాహణ దారుడు వాహనం నడిపే సమయంలో కచ్చితంగా దృవపత్రాలు దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహణ దారులు సౌండ్ పొల్యూషన్ తగ్గించుకోవడంతో పాటు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టుగా స్టిక్కర్లు వేయించుకున్నవారు, వారి వాహణాలను కొనుగోలు చేసిన వారు స్టిక్కర్లను వెంటనే తొలగించాలన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

**మర్కుక్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తి, మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు బుద్ద బాల్‌నారాయణ మంగళవారం మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయన్నారు. విద్యార్థులు ఇలాంటి మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్న స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా దాత బాల్‌నారాయణను ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, షాబొద్దీన్, ఎస్ఎంసీ చైర్మన్ ఏగొండ, ఉపాధ్యాయులు వందన, పద్మారెడ్డి, రాజేశ్వర్‌రావు, విద్యాధర్, శ్రీనివాస్‌రావు, రమణారావు, లావణ్య, నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S. DISPUTE.NO: 155 OF 2022.**

**BETWEEN:**
M/s. Shriram Chits (India) Private Limited., Miyapur Branch, Rep by its: Manager cum GPA Holder .....**DISPUTANT**

**AND**

1. Mrs.V.Sumithra,W/o.Raju Naik,Aged about 52 Years,R/o.H.No:7-1-632/24/1, Bapunagar, SR Nagar, Ameerpet, Hyderabad.PIN:500038,Occ:Record Assistant,EMP I.D.No:2511274, O/o. Dy.Commissioner Prohibition & Excise, Hyderabad.
2. Mr.J.Shiva Satya Prasad,S/o.Shivaraj Aged about 39 Years,R/o.H.No:6-3-667/4/22, Panja gutta, Somajiguda, Hyderabad, PIN:500082, Occ:SP Revenue Inspector Collectorate,Secunderabad, EMP Code:2526098,O/o. Government of Telangana, Revenue Department,Secu nderabad.
3. Mr.Mukthipudi Richard Simon,S/o. late.MS James,Aged about 36 Years, R/o.H.No:12-2- 416,Ushodaya Colony, Mehadipatnam,Hyderabad,PIN:500028,Occ:CC Junior Collector, EMP Code: 2593752,O/o.Government of Telangana, Revenue Department,Secunderabad.
4. Mr.Vishalavath Shankar,S/o. V.Devla, Aged about 52 Years,R/o.7-1-632/24/1, Bapunagar, SR Nagar, Ameerpet, PIN:500038, Occ:Tax Assistant,EMP Code: C-6462,Income Tax Depa rtment, (TDS),Range No:1,4th Floor,Income Tax Towers,A.C.Guards,Hyderabad-500004.

.....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 6,30,648-00 (Six lakh thirty thousand six hundred and forty eight only) and the same is posted to Date:13-09-2022 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex,2nd Floor,Narayana College Building, Prashanthnagar,I.E,Kukatpally,Hyderabad. at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex, 2ndFloor,Narayana College Building,Prashanthnagar,I.E,Kukatpally,Hyderabad. on that day the case will be disposed on its merits as exparte.

**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
Advoate
M/s.Shriram Chits (INDIA)(P) Ltd.
Miyapur Branch.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S. DISPUTE.NO: 156 OF 2022.**

**BETWEEN:**
M/s. Shriram Chits (India) Private Limited., Miyapur Branch, Rep by its: Manager cum GPA Holder .....**DISPUTANT**

**AND**

1. Mr.M.Mohmd Akram Baba,S/o. Dastagiri Aged about 43 Years,R/o. H.No: 1-6-141/46/2 /15,Sreeram Nagar, Suryapet, Circlepet, Nalgonda, PIN: 508213, Telangana State, Occ: Sub Inspector of Police,EMP I.D.No: 1418326, O/o.Sub-Inspector of Police, Jagadgiri gutta, Police station, Cyberabad City.
2. Mr.Galva Ramulu,S/o.G.Chandra Reddy. Aged about 40 Years,R/o.H.No:1-58,Doultabad Mandalam,Rayapole, Medak, PIN:502278,T S. Occ:Police, EMPI.D.No:1417226,O/o.Sub Inspector of Police, Jagadgirigutta Police Station, Cyberabad City.
3. Mr.Nenavath Rajendar,S/o.Hemla Naik,Aged about 33 Years,R/o.H.No:2-2-21/40,Sai Charan Colony,Near Ramalayam Temple, K.P.H.B, Tirumalagiri, Kukatpally,Hyderabad PIN:500072,Occ:Police Constable,O/o:Jagadgirigutta Police Station,Cyberabad City.
4. Mr.Munnur Naveen,S/o.Ramulu,Aged about 37 Years,R/o.H.No:1-03,Back Side Hanum an Temple, Yallapur, Nawabpet, Ranga Reddy District,PIN: 501111, Occ:Police Constable, EMP Code No:1417979,O/o:Jagadgirigutta Police Station,Cyberabad City,T.S.

.....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.2,34,500-00 (Two lakh thirty four thousand five hundred only) and the same is posted to Date:13-09-2022 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator,Ranga Reddy. District.Sony Complex,2nd Floor, Narayana College Building, Prasha nthnagar,I.E,Kukatpally,Hyderabad. at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy. District.Sony Complex, 2ndFloor, Narayana College Building, Prashanthnagar,I.E,Kukatpally,Hyderabad. on that day the case will be disposed on its merits as exparte.

**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
Advoate
M/s.Shriram Chits (INDIA)(P) Ltd.
Miyapur Branch.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S. DISPUTE.NO: 157 OF 2022.**

**BETWEEN:**
M/s. Shriram Chits (India) Private Limited., Miyapur Branch, Rep by its: Manager cum GPA Holder .....**DISPUTANT**

**AND**

1. Mr.Kodavati Bharath Kumar,S/o. Krishna Rao,Aged about 39 Years, R/o. Flat.No-403, Swapna Srinivasa Nilayam, Balajinagar,Nijampet,Hyderabad,PIN:500090,Occ:Asst Manager,TOSHIBA TRANSMISSION & DISTRIBUTION SYSTEMS (INDIA)PVT LTD, Rudraram, Sangareddy, Telangana State.
2. Mr.M.Narasimha Rao,S/o. M.Sreeramulu, Aged about 42 Years, R/o.Flat. No:302,Priya Enclave,Phase-2,Jayalaxminagar,Beerumguda,Sangareddy,PIN:502001,Occ:Senior engineer,(ER-E03) O/o. TOSHIBA TRANSMISSION & DISTRIBUTION SYSTEMS (INDIA) PVT LTD, Rudraram,Sangareddy,Telangana State.
3. Mr.M.Murali Mohan Reddy, S/o. Balakrishna Reddy,Aged about 46 Years,R/o.H.No:7-46,SN Colony,RC Puram,Sangareddy,PIN:502032,Occ:Perment Workmen,EMP Code: 2440,TOSHIBA TRANSMISSION & DISTRIBUTION SYSTEMS (INDIA) PVT LTD,Rudra ram, Sangareddy,Telangana State.
4. Mr.Ravipati Kameshwar Rao, S/o.Koteswara Rao, Aged about 42 Years, R/o. H.No.5-98, 92-A,Patelguda, Ameenpur, Sangareddy, PIN:502032, OCC:Junior Engineer,EMP Code: 2327, O/o.TOSHIBA TRANSMISSION &DISTRIBUTION SYSTEMS (INDIA)PVT LTD, Rud raram,Sangareddy.

.....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 2,79,074-00 (Two lakh seventy nine thousand and seventy four only) and the same is posted to Date:13-09-2022 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex,2nd Floor, Narayana College Building, Prasha nthnagar,I.E,Kukatpally,Hyderabad. at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex, 2ndFloor, Narayana College Building, Prashanthnagar,I.E,Kukatpally,Hyderabad. on that day the case will be disposed on its merits as exparte.

**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
Advoate
M/s.Shriram Chits (INDIA)(P) Ltd.
Miyapur Branch.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S. DISPUTE.NO: 158 OF 2022.**

**BETWEEN:**
M/s. Shriram Chits (India) Private Limited., Chandanagar Branch, Rep by its: Manager cum GPA Holder .....**DISPUTANT**

**AND**

1. Mrs.Kolanti Mary,W/o.CH.Uday Kumar, Aged about 39 Years,R/o.H.No:8-25,DN Colony, Muthangi, Near Statue, Patancheruvu, Sangareddy, District, PIN:502 300, Occ:Business, Beautician
2. Mr.Ch.Uday Kumar,S/o.M.Yesudas Aged about 43 Years,R/o.H.No:6-1041,New NSP Colony, Jaggayyapeta, Krishna District,PIN:521175,Occ: Junior Assistant, EMP Code: 0566954, P.P. Division No:3,Major Irrigation Department, Vijayawada,Andhrapradesh.
3. Mr.B.Nagendra Kumar Sastry, S/o.B.Chandrashekar Rao,Aged about 49 Years,R/o.Qua rter.No:16 & 17,NSP Colony,PWD Ground, Vijayawada, PIN: 520010, Andhrapradesh,Occ: Junior Assistant:EMP Code:0613337,Major Irrigation Department, Division No:3, Pulichin tala,Vijayawada,
4. Mr.Bandari Rajinikanth,S/o.B.Laxmi Narayana, Aged about 37 Years, R/o. H.No: 1-10-164, Pedda Thokatha,New Bowenpally, Chintal Basti, Thirumalagiri, New Bowenapally,PIN:500 011,Occ: Assist Officer, Air India Limited, Hyderabad.
5. Mr.A.Srinivasulu,S/o.A.Narayana,Aged about 48 Years,R/o.Quarter.No.C7-GTN, Chitkul, gtn Company, Medak, Sangareddy District,PIN: 502307,Occ: Senior Manager, EMP Code: 0230,GTN Engineering (India) Limited, Patancheru, Chiktul,Medak.

.....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.3,61,802-00 (Three lakh sixty one thousand eight hundred and two only) and the same is posted to Date:13-09-2022 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex,2nd Floor,Narayana College Building, Prasha nthnagar,I.E,Kukatpally,Hyderabad. at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex,2nd Floor,Narayana College Building, Prashanthnagar,I.E,Kukatpally,Hyderabad.,on that day the case will be disposed on its merits as exparte.

**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
Advoate
M/s.Shriram Chits (INDIA)(P) Ltd.
Chandanagar Branch.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY.DISTRICT; T.S. DISPUTE.NO: 159 OF 2022.**

**BETWEEN:**
M/s. Shriram Chits (India) Private Limited., Miyapur Branch, Rep by its: Manager cum GPA Holder .....**DISPUTANT**

**AND**

1. Mr.M.Mohmd Akram Baba, S/o. Dastagiri Aged about 43 Years, R/o. H.No:1-6-141/46/2 /15,Sreeram Nagar, Suryapet,Circlepet,Nalgonda,PIN:508213,Telangana State, Occ: Sub Inspector of Police,EMP I.D.No:1418326,O/o.Sub-Inspector of Police, Jagadgiri gutta, Police station, Cyberabad City.
2. Mr. MD.Hajiahmed, S/o. Shabbeer Ahmed, Aged about 42 Years,R/o.H.No:7-04-46,Feroz guda, Shivalayamtemple, Bowenppally,Thirumalagiri,Hyderabad,PIN:500011,Occ: Police Constable, Civil,E.M.P. Code: 1413553, Jagathgirigutta, Cyberabad City, Telangana State.
3. Mr.Galva Ramulu,S/o.G.Chandra Reddy. Aged about 40 Years,R/o.H.No:1-58,Doultabad Mandalam,Rayapole, Medak, PIN:502278,T S. Occ:Police, EMPI.D.No:1417226,O/o.Sub Inspector of Police, Jagadgirigutta Police Station, Cyberabad City.
4. Mr.K.Sri Sailam,S/o.Kistaiah,Aged about 37 Years,R/o.H.No:2-21/A,Syed Pally Village, Near Hanuman Temple, Paragi, Ranga Reddy District, PIN: 501501, Occ:Police Constable, EMP Code:1418038, O/o.Sub Inspector of Police, Jagadgirigutta Police Station, Cyberabad, City.

.....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.7,09,500-00 (Seven lakh nine thousand and five hundred only) and the same is posted to Date:13-09-2022 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex,2nd Floor,Narayana College Building, Prasha nthnagar,I.E,Kukatpally,Hyderabad. at 11-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator, Ranga Reddy.District.Sony Complex, 2ndFloor, Narayana College Building, Prashanthnagar,I.E,Kukatpally,Hyderabad. on that day the case will be disposed on its merits as exparte.

**(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**M.Shiva Shekar.**
**M.Chandra Shekar.**
Advoate
M/s.Shriram Chits (INDIA)(P) Ltd.
Miyapur Branch.



చౌటకూరులో ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**చౌటకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** అర్ధాంతరంగా బడి మానేసినవారు ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను అందుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శివంపేటలోని పాఠశాలల్లో ఓపెన్ స్కూల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన వెంకట మాట్లాడుతూ రెగ్యులర్ విద్యలాగే ఓపెన్ స్కూల్‌కు సంబంధించిన సర్టిఫికెట్లు పని చేస్తాయన్నారు. ఓపెన్ స్కూల్‌లో చేరేందుకు ఈ నెల 14వ వరకు అవకాశం ఉందని, అవసరమైన వారు తమ ధరఖాస్తులను అందచేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి, ఇ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి మంగళవారం ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందచేశారు. మండలంలోని మల్చెల్మ గ్రామానికి చెందిన రైతు మహమ్మద్ అలీ గతంలో కరెంట్ షాక్‌తో మరణించాడు. అలీ మృతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం అందించేందుకు ఒప్పించారు. విద్యుత్ శాఖ మంజూరు చేసిన రూ.5లక్షల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మృతుని కుమారుడు నసీరుద్దీన్‌కు అందచేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు యంజి రాములు, విద్యుత్ శాఖ డిఈ లక్ష్మణ్, ఎంపిటిసి సభ్యులు ఇస్మాయిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనందం, నాయకులు బండి మోహన్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



గొల్లకురుమయాదవ భవన నిర్మాణపనులను పరిశీలిస్తున్న మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** గొల్లకురుమ యాదవ భవనం నిర్మాణం పనులను జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మంగళవారం పరిశీలించారు. భవన నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యేవెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు, గొల్లకురుమ యాదవ సంఘం ప్రతినిధులు యంజి రాములు, ఎంపిటిసి సభ్యులు తట్టు నారాయణయాదవ్, మొగుడంపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సురేశ్, యాదవ సంఘం, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మజ్లిస్ ఇత్తెహాద్ నాయకులు



మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంఐఎం నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మంత్రి హరీష్‌రావును మజ్లిస్ ఇత్తెహాద్ ముస్లిమీన్ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు అత్తర్ ఆహ్మద్ కలుసుకున్నారు. ఆల్ ఇండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసి, కార్వాన్ ఎమ్మెల్యే, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి కౌసర్ ముహియుద్దీన్‌ల ఆదేశాల మేరకు మంత్రిని కలుసుకున్నట్లు అత్తర్ ఆహ్మద్ వివరించారు. జహీరాబాద్ పట్టణంలోని పలు సమస్యలను లిఖిత పూర్వకంగా వినత పత్రం ద్వారా తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు ఆటో రెన్యూవల్ సిస్టమ్ ప్రారంభించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శులు ముహమ్మద్ ముహియుద్దీన్‌గోరీ, ఆఎరర్ బిన్ అబ్దుల్లా, ధనసిరి అధ్యక్షులు మహమ్మద్ అక్బర్, మహమ్మద్ అబ్దుల్ వలీ తదితరులు ఉన్నారు.

## ఎల్‌ఓసీ చెక్కు అందజేత

**నారాయణఖేడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** సిఎం సహాయ నిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం అంత్వార్ గ్రామానికి చెందిన చేవేళ్ల వీర్‌శెట్టి తండ్రి మారుతప్ప అనారోగ్యంతో కొన్ని రోజులుగా బాధపడుతూ హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం రూ.4,00,000 ఎల్‌ఓసీ మంజూరుచేసి వారి కుటుంబ సభ్యులకు చెక్‌ను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దయ్యస్వామి, సాల్మన్‌రాజ్, ప్రసాద్‌లు ఉన్నారు.

## కొనసాగుతున్న విఆర్ఏల దీక్షలు

చౌటకూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరులోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. విఆర్ఏల దక్ష మంగళవారంతో 9వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని విఆర్ఏలు డిమాండ్ చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు దీక్షలను విరమించే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్ఏలు పాల్గొన్నారు.

## నాగులమ్మ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రామచంద్రాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నాగ పంచమిని పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయిసముద్రం చెరువుకట్ట పైగల నాగులమ్మ దేవాలయంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులమ్మ దేవాలయాన్ని ప్రజల సౌకర్యార్థం విశాలమైన ప్రాంగణంలో చెరువు కట్టపై నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్పనగేష్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వి ఆదర్శ్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాగులమ్మను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



సంగారెడ్డిలో పుట్టకు పాలుపోస్తున్న బొంగుల విజయలక్ష్మిరవి, మహిళలు



ఖేడ్‌లో మహిళలు నాగులపుట్ట వద్ద పూజలు నిర్వహిస్తున్న మహిళలు



నాగూర్ (కె)లో నాగ పంచమి పర్వదినాన్ని జరుపుకుంటున్న భక్తులు

# ఘనంగా నాగుల పంచమి

**నారాయణఖేడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మంగళవారం నాగులపంచమి పండుగను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయంనుంచి మహిళలు నాగులపుట్టవద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నలు పెద్దలు నూతన వస్త్రాలు ధరించి పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంజీవన్‌రావుపేట, అనంతసాగర్, పంచ గామ, నమ్లిమేట్ తదితరగ్రామాల్లో మహిళలు సంతోషం గా జరుపుకున్నారు.

**సిర్గాపూర్‌లో:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌తో పాటు ఆయా గ్రామాల్లో నాగుల పంచమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి మహిళలు నాగులపుట్ట వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు.మహిళలు నూతన వస్త్రాలు ధరించి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. పిండి వంటలు చేసుకుని ఉల్లాసంగా జరుపుకున్నారు.

**కల్హేర్‌లో:** మండల కేంద్రంతో పాటు బీబీపేట, మాసాన్ పల్లి, బాచేపల్లి తదితర గ్రామాల్లో నాగుల పంచమి పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి నాగుల పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు.

**చౌటకూరులో...**

**చౌటకూరు/పుల్‌కల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. అత్తారిండ్ల నుంచి పుట్టింటికి చేరుకుని మహిళలు తమ పిల్లా పాపలతో కలిసి నూతన వస్త్రాలు ధరించి గ్రామంలోని శివాలయాలకు, నాగుల పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తమ కుటుంబాలపై ఆశీర్వచాలను అందించి క్షేమంగా ఉండేలా దీవించాలని మహిళలు నాగమ్మ తల్లిని వేడుకోవడం కానవచ్చింది.

**న్యాలకల్, రాయికోడ్ మండలాల్లో...**

**న్యాల్‌కల్/రాయికోడ్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామాలు సందడిగా మారాయి. న్యాల్‌కల్ మండలంతో పాటు రాయికోడ్ మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆలయాలు భక్తుల తాడికితో అలరారాయి. ఉదయం ఆయా గ్రామాల్లో మహిళలు నూతన వస్త్రాలు ధరించి తమ కుటుంబ సభ్యలతో గ్రామాల్లోని శివాలయాలకు, నాగు ప్రతిమలుగల ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాయికోడ్‌మండలంలోని శాపూర్ గ్రామ శివారులో గల నాగ దేవత ఆలయానికి రాయికోడ్ మండలంతో పాటు న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్, దప్పూర్, ముంగి, రుక్మాపూర్, న్యాల్‌కల్, అత్నూర్ తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పొలాల గుండా ఆలయానికి చేరుకుని వరుస క్రమంలో నాగదేవత విగ్రహాలను, పుట్టను దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆయా మండలాల్లోని గ్రామాల్లో కుడకలకు దారాలు కట్టి బొంగరంగా తిప్పుకుంటూ చిన్నారుల ఆటలు ఆకట్టుకున్నాయి.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలకు, గ్రామ శివారులోని నాగుల పుట్టలకు మహిళలు కుటుంబ సభ్యులతో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం పర్వదినాన్ని పురష్కరించుకుని మహిళలు ఉపవాస దీక్షలు పూనుకున్నారు. మంగళవారం ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు ముగించుకుని ఉపవాస దీక్షలకు విరామం ఇచ్చారు. నాగుల పంచమి రోజున నాగదేవత విగ్రహాలకు, పుట్టలకు పూజలు చేస్తే ఏడాది పాటు నాగదేవత తమకు ఆశీర్వచనాలు అందించి ఆదుకుంటుందని భక్తుల ప్రగాడ నమ్మకం.

**సంగారెడ్డిలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నాగపంచమి పర్వదిన వేడుకలను మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.సంగారెడ్డి పట్టణంలోని పలు ఆలయాలు, పుట్టల వద్ద మంగళవారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో మహిళలు బారులుతీరారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి నాగ పంచమి సందర్భంగా ఆలయానికి వెళ్ళి భక్తి శ్రద్ధలతో నాగదేవతకు పూజలు చేసి పుట్టకు పాలుపోశారు. పోతిరెడ్డిపల్లిలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం వద్దగల పుట్ట, హౌసింగ్ బోర్డు ఫేస్‌వన్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం, ప్రశాంత్‌నగర్ ఆంజనేయస్వామి, బైపాస్‌లోగల వెంకటేశ్వరస్వామి ఆలయం, వసంత్‌నగర్ రేణుక ఎల్లమ్మ ఆలయం, చెరువు కట్ట నాగదేవత, ఆలయాల వద్ద నాగ దేవతలకు కొత్త బట్టలు, పసుపు కుంకుమలు, పుష్పాలు, పాయసం సమర్పించి పుట్టకు పాలుపోసి మహిళలు తమ మొక్కలను నాగదేవత అమ్మవారికి చెల్లించుకున్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నాగుల పంచమి పర్వదినం సందర్భంగా భక్తులు ఆయా ఆలయాలలో వేకువ జాము నుంచి పుట్టలవద్ద నాగదేవతకు పూజలుచేసి పాలుపోశారు. నాగూర్(కె) గ్రామంలో మంగళవారం మండల సమైఖ్య అధ్యక్షురాలు మహానంద ఆధ్వర్యంలో చౌడివద్ద మహిళలు నాగులమ్మకు పూజలు నిర్వహించి, పుట్టకు పాలు పోశారు. శ్రావనమాసంలో వచ్చిన మొదటి పండుగ నాగుల పంచమిని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలంలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్‌లో నాగదేవతకు పూజలు చేస్తున్న భక్తులు



చౌటకూరులో నాగదేవత పాలు పోస్తున్న మహిళలు



జిల్లా కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## మల్లారెడ్డి హత్యకు నిరసనగా న్యాయవాదుల కోర్టుల బహిష్కరణ

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా కోర్టు న్యాయవాది మల్లారెడ్డి హత్యను సంగారెడ్డి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. సంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... న్యాయవాదుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. మల్లారెడ్డికి హత్యచేసినవారిని త్వరగా పట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభుధాన్యం, ఉపాధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి సంజీవరావు, కోశాధికారి ఉదయ్, గ్రంథాలయ కార్యదర్శి బి శ్రీనివాస్, క్రీడల కార్యదర్శి రవీందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు సి విఠల్‌రెడ్డి, ఆంజనేయులు, అమర్‌నాథ్‌రావు, బాల్‌రాజ్, నిజామోద్దీన్ రషీద్, యాదయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

## తిరుపతికి పాదయాత్ర

**అమీన్‌పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణానికి చెందిన సీసాల రాజు బృందం ప్రతి సంవత్సరం నిర్వహించే తిరుపతి పాదయాత్రలో భాగంగా మంగళవారం పటాన్‌చెరు నుండి అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ మహా యాత్రలో 17 సంవత్సరాలుగా పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు. అంతకు ముందు చైర్మన్ పాండురంగారెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు.

## నందిగామ, చిట్కుల్ గ్రామాల్లో అశిర్ ఖానాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండల పరిధిలోని నందిగామ, చిట్కుల్ గ్రామాలలో అశిర్ ఖానాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అన్ని మతాల ప్రార్థనా స్థలాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మైనార్టీల సంక్షేమ కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ షాదిముబాకర్, మైనార్టీకి రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, స్వయం ఉపాధి సహకార సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనూ ముస్లిం సోదరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ బన్సీలాల్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ఉమావతి గోపాల్, ఎంపీటీసీలు నాగజ్యోతిలక్ష్మణ్, మంజుల శ్రీశైలం, పాక్స్ చైర్మన్ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, విష్ణువర్ధన్‌రెడ్డి, మొయిన్, ముస్లిం మత పెద్దలు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాగుల పుట్టకు పూజలు చేస్తున్న కంది సర్పంచ్ దంపతులు

## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**కంది, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నాగుల పంచమి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఆత్తారింఢ్ల నుంచి పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు తమ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామాల్లోని ఆలయాల్లోని నాగదేవత విగ్రహాలను, గ్రామ శివారులోని నాగుల పుట్ట వద్దకు చేరుకుని భక్తి శ్రద్దలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తమ కుటుంబ సభ్యులను చల్లగా కాపాడుతూ దీవించాలని భక్తులు వేడుకోవడం కానవచ్చింది. మండల కేంద్రమైన కందిలో గ్రామ సర్పంచ్ విమల తన భర్త వీరేశంతో కలసి నాగుల పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేస్తూ గ్రామస్థులను చల్లగా కాపాడాలని వేడుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తీగత శేఖర్ కొన్ని రోజుల క్రితం ఆటో ఢీకొని కుండి కాలు విరగడం జరిగింది. విషయం తెలుసుకున్న తెరాస రాష్ట్ర నాయకులు ఎంఎన్ ఆర్ యువసేన వ్యవస్థాపకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి భరోసానిస్తూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేశ్, కానుకుంట వెంకటేశ్, అనంతరం మాజీ ఉప సర్పంచ్ జింక గోపాల్, వీరారెడ్డిపల్లి బుద్ధులు, అశోక్, చిన్నభల్లి కనకరాజు, తీగల తరుణ్, తీగల మహేష్, కమ్మరి సీతారాం, కరే నవీన్, బుద్ధల శేఖర్, ఎర్రోళ్ల ప్రకాష్, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**వట్‌పల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** వట్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం నాడు వీఆర్ఏలకు వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పట్లోళ్ళ శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్‌ల నాయకులతో కలిసి వీఆర్ఏలు చేస్తున్న నిరాహారదీక్ష శిభిరాంలో సంఘీభావం తెలుపుతున్న మద్దత్తు పలికారు. అలాగే వీఆర్ఏలకు మధ్యాహ్న భోజనం అందించి, కాంగ్రెస్ పార్టీ వీర్ఏలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు తెలిపారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను మరిచిపోయారని, కావున వెంటనే వీఆర్ఏల సమస్యలపు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారాయణ గౌడ్, గుండెరావు, బసంత్ రావు, అశోక్ గౌడ్, కచుర్‌రావు, సంగారెడ్డి, శంకరప్ప, దిగంబరరావు, వెంకట్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రావు, మోసిన్, ఖాద్రి, సురేష్, ఇస్మాయిల్, రాందాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో నూతన పనులు ప్రారంభం

**నారాయణఖేడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** పట్టణంలోని సేవాలాల్ చౌక్ వద్ద డ్రైనేజీ నూతన పనులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ రుబీనాబేగం నజీబ్ పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెరాస ప్రభుత్వ హయాంలోనే నారాయణఖేడ్ పట్టణం అభివృద్ధి జరిగిందన్నారు. ఖేడ్ పట్టణంలోని అన్నివార్డుల్లో సీసీ రోడ్లు, మురికికాల్వలు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో శివరాం ,శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, వర్క్ ఇన్స్‌పెక్టర్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులు తగ్గించుకుందాం-దిగుబడి పెంచుకుందాం

**న్యాల్‌కల్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పంటల సాగులో పెట్టుబడులు తగ్గించుకుని పంట దిగుబడి పెంచుకోవాల్సిన అవసరం ప్రతి రైతుపై ఉందని మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య సూచించారు. మంగళవారం మండలంలోని ముంగి గ్రామంలోని రైతు వేదికలో ముంగి క్లస్టర్ పరిధిలోని రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ లావణ్య మాట్లాడుతూ పత్తి పంట సాగులో రైతులు మేళకువలు పాటించాలని, పిఎస్‌బి ఉపయోగిస్తే ఎకరానికి సగం బస్తా డిఎపి మిగిలిపోతుందన్నారు. ఎరువులను ధపా దఫాలుగా ఉపయోగించుకోవాలని సూచించారు. పత్తి విత్తనాలు విత్తుకున్న 2 రోజులకు కలుపు మందును ఉపయోగిసేట్ట కలుపు తక్కువగా వస్తుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ పంటలను సాగు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతు బంధు అధ్యక్షులు ఎల్‌చల్ నర్సింహారెడ్డి, ఏఇఓ షరీఫ్, రైతులు ఎ విఠల్‌రెడ్డి, కిష్టారెడ్డి, సంజీవ్‌రెడ్డిడ, విఠల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అనుభవ మండపంలో ప్రవచనాలు

**జహీరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఈనెల 3వ తారీఖు నుంచి 27వ తేదీ వరకు పట్టణంలోని అనుభవ మండపంలో ప్రవచన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లింగాయత్ సమాజ్ జహీరాబాద్ ప్రధాన కార్యదర్శి రేకుళ్లి సుభాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిత్యం రాత్రి 7 గంటల నుంచి 8.30 గంటల వరకు బసవతత్వ నిష్ఠాతులైన చిక్కమంగళూరుకు చెందిన పరమపూజ్యశ్రీ శివశరణి సత్యక్క మాతాజీ ప్రవచనాలు చేస్తారన్నారు. గురు, లింగ, జంగమల గుర్తించి అష్టావరణము, పంచాచారము, షట్స్థలము, బసవ శరణుల జీవన విధానము, బసవాది శరణులు రచించిన వచనాలపై విశ్లేషణ చేస్తారన్నారు. ఇష్టలింగ పూజా విధానంపై ప్రవచనాలు చేస్తారన్నారు. ప్రవచనాలు ముగిసన తర్వాత భక్తులకు ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ప్రవచనాల కార్యక్రమాలను జహీరాబాద్ లింగాయత్ సమాజం బాంధవులు, అక్కన బళగ సభ్యులు, భజన మండలి బాధ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శ్రావణ మాసం ప్రవచనానంతరం ముగింపు రోజున చిత్తర్గి విజయ మహాంతేష సంస్థాన్ మఠం అప్పగారైన పరమ పూజ్య శ్రీ గురు మహాంత స్వామిచే లింగదీక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. అవకాశాన్ని ప్రతి లింగాయత్, బసవాభిమానులు సద్వినియోగం చేసుకోవాలని సుభాష్ వివరించారు.

## ప్రతి బాలిక కనీసం 10వ తరగతి వరకు చదవాలి

ఎంఇవో అంజయ్య

**సదాశివపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన శంశాబాద్ కావ్యశ్రీ తండ్రి చంద్రశేఖర్, తల్లి చంద్రకళ 6వ తరగతి పూర్తి చేసిన పాఠశాల ప్రారంభం నుండి 7వ తరగతిలో పాఠశాలకు రాకుండా తల్లిదండ్రులు పొలం పనులు చేయిస్తున్నారని సమాచారం తెలుసుకున్న మండల విద్యాధికారి అంజయ్య తల్లిదండ్రులకు, బాలికకు కౌన్సిలింగ్ ఇచ్చి మంగళవారం కావ్యశ్రీని సదాశివపేటలో గల కస్తూరిబా బాలికల పాఠశాలలో 7వ తరగతిలో చేర్పించి హాస్టల్ వసతి, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు విలువ తెలుసుకోకపోవడం, ఆర్థిక పరిస్థితుల వల్ల బాలికను డ్రాప్ అవుట్ చేయడం జరిగిందని, బాలిక విద్యకు చాలా ప్రాధాన్యం ఉందన్నారు. సదాశివపేట మండలం ప్రతి బాల బాలిక కనీసం 10వ తరగతి వరకు చదువాలని 2009 విద్యాహక్కు చట్టంలో ఉందన్నారు. ఎవరైన బాల కార్మికులు, బడిబయట ఉంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాధికారితో తెలిపి 100శాతం పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, సిఆర్‌పి రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి రూ. 16 కోట్లు మంజూరు : ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపాలిటి ప్రజలకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మరో తీపి కబురు అందించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీరం గూడ కమాన్ నుండి కిష్టారెడ్డిపేట రింగురోడ్డు వరకు నిర్మించిన 100ఫీట్ల రహదారికి వివిధ కాలనీల నుండి రహదారికి అనుసంధానం చేస్తూ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 16కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రహదారి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపల్ ఏర్పడిన అనంతరం బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట వరకు 100ఫీట్ల రహదారిని నిర్మించాలన్న ప్రజల ఆకాంక్షలమేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ 50కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇందుకు అనుగుణంగా రహదారి నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. రహదారికి అనుసంధానం చేస్తూ కాలనీల నుండి సిసి రోడ్ల నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం 16కోట్ల రూపాయల నిధులు మంజూరి చేసిందన్నారు. ఇందులో భాగంగా నవ్య రోడ్డు నుండి రూప శ్రీ కౌంటి మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు, గ్రీన్‌ఫిల్స్ కాలనీ మీదుగా సింఫనీ కాలనీ వరకు, భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమాన్ నుండి దేవాలయం వరకు, బిహెచ్ఇఎల్ మెట్రో అన్కేవ్ డబుల్ బెడ్‌రూమ్‌ల మీదుగా పటేల్‌గూడ గ్రామం వరకు రహదారులు నిర్మించడంతో పాటు, కృష్ణుడి దేవాలయం వద్ద గల ప్రధాన కల్వర్టు వద్ద పాదాచారుల వంతెన నిర్మించబోతున్నట్లు తెలిపారు. అతిత్వరలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తిచేసి, ప్రధాన రహదారిని ప్రారంభిస్తామన్నారు. అభివృద్ధితో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపిపి దేవానందం, జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నారాయణఖేడ్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన సంఘటన కల్హేర్ మండలంలో జరిగింది. కుటుంబీకుల కథనం ప్రకారం... కల్హేర్ మండలం రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన సాయిలు ఉదయం ఇంటి నుంచి బయలుదేరి బోరుమోటారు మరమ్మతు కు పెద్దశంకరంపేటకు తీసుకుని వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో బాచేపల్లి గ్రామశివారులో రాగానే మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.